ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.26.04.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ నిర్మాణంలో యువత పాల్గొని వేగంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. రాజకీయాల్లో ఒక కొత్త శకం, కొత్త వ్యవస్థ రావలసిన అవసరం ఉందని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.
3. రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులందరిని క్రమబద్ధీకరించాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు
4. తెలంగాణలో రానున్న 48 గంటల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

---------------------------

**PM-ROZGAR MELA**

దేశ నిర్మాణంలో యువత పాల్గొని వేగంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ రోజు దేశవ్యాప్తంగా 47 ప్రదేశాలలో రోజ్ గార్ మేళా కార్యక్రమం జరిగింది. వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థలలో కొత్తగా నియమితులైన 51 వేలకు పైగా యువతకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీడియో

కాన్ఫరెన్సింగ్ ద్వారా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ మాట్లాడుతూ... దేశ ఆర్థిక వ్యవస్థ, అంతర్గాత భద్రత, ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, కార్మికుల జీవితాల్లో మార్పులు తీసుకురావడంలో యువతపై బాధ్యత ఉందని అన్నారు. మేకిన్ ఇండియా ఆలోచనను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం బడ్జెట్ లో మ్యానిఫాక్చరింగ్ మిషన్ ను ప్రకటించిందని, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తులను తయారు చేసేందుకు భారత్ లోని యువతకు అవకాశం కల్పిస్తుందని అన్నారు. మరికొన్ని రోజుల్లో ప్రపంచ దృశ్య శ్రవణ వినోద శిఖరాగ్ర సదస్సు వేవ్స్ 2025 ముంబైలో నిర్వహించనున్నట్లు, దేశంలోని యువత సృజనాత్మకతను ప్రదర్శించేందుకు ఈ సదస్సు ముఖ్య వేదికగా నిలుస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

**------------ బైట్ ... నరేంద్ర మోదీ -----------**

ప్రపంచంలో దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు, ప్రదానమంత్రి నరేంద్రమోదీ దార్శనీకతను సాకారం చేసేందుకు యువత కీలక పాత్ర పోషించాలని కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి యువతకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో ఆదాయపు పన్ను శాఖ ఏర్పాటు చేసిన రోజ్ గార్ మేళాలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... దేశంలోని యువత సాధికారత ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇచ్చే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు రోజ్ గార్ మేలా నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ Dr మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో CGST విభాగం నిర్వహించిన రోజ్ గార్ మేళా కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

700కు పైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నవారంతా వికసిత్ భారత్ లో సంపూర్ణంగా భాగస్వాములు కావాలని మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.

**---------- బైట్ బండి సంజయ్ --------**

**NSD/MSL/MSM**

----------------------

**Bharat Summit**

రాజకీయాల్లో ఒక కొత్త శకం, కొత్త వ్యవస్థ రావలసిన అవసరం ఉందని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. దేశంలో, ప్రపంచంలో ప్రజల సమస్యలను సరిగా అర్థం చేసుకుని ఆగ్రహాన్ని, ద్వేషాన్ని, భయాన్ని తొలగించే రాజకీయాలు అవసరమని ఆయన అన్నారు. హైదరాబాదులో జరుగుతున్న భారత్ సమ్మిట్ ప్లీనరీ సమావేశాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ ఈ రోజు ప్రసంగించారు. అంతర్జాతీయంగా ఒక ప్రగతిశీల ఉద్యమం జరగాలని అంటూ ఆయన కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు తన పాదయాత్ర సందర్భంగా జరిగిన అనుభవాలను పంచుకున్నారు. మనదేశంలో తగ్గిపోయిన ప్రజాస్వామిక సంభాషణలు, సంస్థలు, ప్రదేశాలు, వ్యవస్థలను తిరిగి నెలకొల్పాలని ఆయన చెప్పారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు ఆశయాలు నెరవేర్చడమే మంత్రంగా ముందుకు సాగుతోందని చెప్పారు. రాష్ట్రంలో రైతులు, యువజనులు, మహిళలు ప్రభుత్వంలో కీలక భాగస్వాములను చెబుతూ.. రేవంత్ రెడ్డి వివిధ వర్గాల వారి కోసం సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

ప్రజల జీవితాల్లో సానుకూలమైన మార్పు తీసుకురావడం అవసరమని రేవంత్ రెడ్డి అన్నారు.

-------- **బైట్ రేవంత్ రెడ్డి** ------------

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా ఈ సదస్సులో మాట్లాడారు. అంతకుముందు భారత్ సమ్మిట్ రెండవ రోజున చర్చల్లో భాగంగా వాతావరణంలో మార్పులకు సంబంధించిన కార్యాచరణలో ప్రభావవంతమైన, సమానత్వంతో కూడుకున్న, అత్యవసర చర్యలను తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**MSL**

------------------------

**GOVT –AIRLINES**

గగన పరిమితుల మధ్య ప్రయాణికుల సౌకర్యం, రవాణా భద్రతలను నిర్ధారించే చర్యలను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం విమానయాన సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల కాలంలో మారుతున్న అంతర్జాతీయ విమానయాన నిబంధనలు, గగన తలాల మూసివేతల వల్ల చాలావరకు విమాన మార్గాలలో చేస్తున్న మార్పులు, దారి మళ్లింపుల వల్ల విమానయాన కాల పరిమితులు పెరుగుతున్నాయని, పౌర విమానయాన శాఖ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**MEDIA ADVISORY**

దేశ భద్రత దృష్ట్యా ఉగ్రవాద వ్యతిరేక చర్యలను, భద్రతా దళాల కదలికలను ప్రత్యక్ష ప్రసారం చేయవద్దని సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అన్ని మీడియా సంస్థలకు, ఛానళ్ళకు సూచన జారీ చేసింది. దేశ భద్రతను కాపాడడంలో మీడియాకి, డిజిటల్ వేదికలకు, వ్యక్తులకు కూడా ఒక కీలకమైన పాత్ర ఉందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. రక్షణ చర్యలు భద్రతా దళాల మోహరింపుకి సంబంధించి వివిధ వర్గాలను ఉటంకిస్తూ సమాచారం రిపోర్ట్ చేయరాదని కూడా మంత్రిత్వ శాఖ మీడియాని కోరింది. కార్గిల్ యుద్ధం, ముంబైలో ఉగ్రవాద దాడులు, కందహార్ హైజాక్కింగ్ వంటి ఘటనలు జరిగిన సమయంలో మీడియా రిపోర్టింగ్ ఆయా సంఘటనల పైన, పర్యవసానాల పైన ప్రభావం చూపిందని రుజువైందని మంత్రిత్వ శాఖ తన సూచనలో పేర్కొంది.

**NSD**

--------------------------

**NOTICE**

హైదరాబాద్ లో ఉన్న నలుగురు పాకిస్తాన్ జాతీయులు రేపటి లోగా దేశం విడిచి వెళ్లాలని పోలీసులు నోటీసులు జారీ చేశారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో

దేశంలో ఉన్న పాకిస్తానీయులు దేశం విడిచి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. నగరంలో 213 మంది పాకిస్తానీయులు ఉన్నట్లు, ప్రధానంగా వీరిలో ప్రభుత్వం జారీ చేసిన దీర్ఘకాలిక విసాలతో నివసిస్తున్నారని పోలీసులు గుర్తించారు. హైదరాబాద్ లో నలుగురు పాకిస్తానీయులకు  పోలీసులు నోటీసులు ఇచ్చారు. వీరు షార్ట్ టర్మ్ వీసాలతో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**DESK**

-----------------------

**బీఆర్ఎస్ రజతోత్సవ వేడుక**

రేపు జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండలం పగడపల్లి 1వ, 2 వ డివిజన్ లో ఈరోజు నిర్వహించిన ఎడ్లబండి ర్యాలీకి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... మాజీ ముకక్యమంత్రి చంద్రశేఖర్ రావు ఒక దార్శనికతతో పని చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవగాహన లోపంతో ప్రజలను ఇబ్బంది పెడుతుందని అన్నారు. ఈ రోజు ఎల్కతుర్తిలో సభా వేదికను మాజీ మంత్రి హరీష్ రావు పరిశీలించారు. ఇప్పటికే సభ ఏర్పాట్లు పూర్తయ్యాయని జనం సభకి తరలి వస్తున్నారని అన్నారు.

**పీటీసీ/వరంగల్**

-------------------

**కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి**

రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులందరిని క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలోని పాలమూరు యూనివర్సిటీలో తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెకు డీకే అరుణ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల్లో పనిచేస్తున్న 2000 మందిని వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు.

**STRINGER**

------------------------

**WEATHER**

తెలంగాణలో రానున్న 48 గంటల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవ్వగా హైదరాబాద్ లో 41 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లాలో నిన్న అత్యధికంగా 45.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

**PN**

------------------------

**MANN KI BAAT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

**NSD**

--------------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**------------------------**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 26th APRIL, 2025**
**SDP:MGL PAGE NO: 01**

**GOVT – AIRLINES**: Union Government has directed airlines to implement passenger handling measures amid airspace restrictions to ensure continued passenger comfort, safety, and regulatory compliance. The Civil Aviation Ministry said in light of the recent international airspace closures and over flight restrictions, several flight routes have been significantly altered, leading to extended flight durations and possibility of technical stops. The Ministry asked airlines to pro-actively inform passengers about route changes, extended travel times, and any technical halts during their journey. It said that this communication should occur at check-in, boarding, and via digital alerts. The Airlines have been asked to ensure adequate food, hydration, and special meal availability throughout flight. The Ministry also asked airlines to ensure onboard medical supplies are sufficient. NSD-11

**ACB**: The AntiCorruption Bureau (ACB) officials conducted searches at the residence of former Engineer-in-Chief (ENC) Hariram who was associated with Kaleshwaram Lift Irrigation Scheme (KLIS) project, in Shaikpet this morning. Along with Hariram's residence, simultaneous raids are also being carried out at other places in the state, according to ACB sources. The raids are reportedly based on the National Dam Safety Authority (NDSA) report concerning the multi-crore Kaleshwaram project. Hariram is known to have played a key role in the construction of the project. PN--7

**NALSAR**: On the World-Intellectual Property day, the NALSAR University of Law signed an MoU with T-hub Foundation today, to support T-Hub on several IP related activities. The MoU was signed by Vice-Chancellor-NALSAR University of Law Prof. Srikrishna Deva Rao and Vice President T-Hub Foundation Santoshi Reddy Velagala, the University said in a release today. NALSAR and T-hub, through this collaboration, aims to further provide start-ups with comprehensive IP-related support, including advisory services, capacity-building initiatives, policy development, and training programs. The collaboration also seeks to leverage NALSAR's academic expertise and T-Hub's start-up ecosystem to foster innovation, protect intellectual property and contribute to the growth and sustainability of start-ups. PN---10



**PM-ROZGAR MELA**: The 15th Rozgar Mela was held at 47 locations across the country today. The new recruits will join the Central Government in various Ministries and Departments. Prime Minister Narendra Modi distributed over 51 thousand appointment letters to newly appointed youth in various government departments through video conferencing today. Speaking at the event Prime Minister Narendra Modi has said when youth participates in nation building, the

nation develops rapidly and also makes its mark in the world. He said, with their hard work and innovation today the youth of the country is showing the world how much potential the nation has. He said youth who received their appointment letters today have a big responsibility to strengthen the nation's economy, internal security, develop modern infrastructure and bring changes in the lives of labourers. He also said, in a few days, the World Audio Visual and Entertainment Summit WAVES 2025 is going to be organized in Mumbai and added that the young creators of the country are getting such a platform for the first time. **(SOUND BYTE)**

In Hyderabad, at an event held in Baglingampally Union Minister of State for Jal Shakti, Dr. Raj Bhushan Chowdhary distributed appointment letters to over 130 newly recruited youth during the ceremony. Addressing the gathering, the Minister of State stated that the Rozgar Mela mission stands as a testament to the Government's commitment towards empowering youth and strengthening public service. It reflects the vision of a ViksitBharat by creating ample employment opportunities, he added **(SOUND BYTE)** In another event Union Minister of State for Home B. Sanjay Kumar distributed appointment letters to youth at Rozgar Mela held at the Central Board of indirect Taxes and Customs in Hyderabad. Speaking on the occasion, the Union Minister while congratulating around 700 candidates who received appointment letters at the event, said it is their responsibility to perform their duties with commitment and earn recognition. He asked them to stay updated with new technologies and changes in their work, and keep learning. Several youngsters who received appointment letters today from the MoS, Home expressed their happiness. **(SOUND BYTE)** NSD/MSL/MSM

**MEDIA ADVISORY:** The Information and Broadcasting Ministry has issued an advisory to all media channels to refrain from showing live coverage of anti-terrorist operations and movement of security forces in the interest of national security. It said that the media, digital platforms, and individuals play a vital role in safeguarding national security. The Ministry asked them to refrain from reporting based on sources-based information related to defence operations or movement. The Ministry highlighted past incidents that have underscored the importance of responsible reporting. During events such as the Kargil war, the Mumbai terror attacks, and Kandahar hijacking, unrestricted coverage had unintended adverse consequences on national interests. NSD

**Bharat Summit:** Opposition Leader in the Lok Sabha and Congress senior leader Rahul Gandhi called for a new order of politics, which can counter anger, fear and hatred by understanding the people's issues in the country and in the rest of the world. He addressed the plenary session at the ongoing Bharat Summit being held in Hyderabad. Calling for a global progressive movement, Rahul Gandhi shared his experiences from his Padayatra held from Kanyakumari to Kashmir. He stressed the need to regain democratic spaces which diminished. Earlier, Chief Minister Revanth Reddy said his government's mantra is fulfilling dreams of people of all sections. Stating that youth, women and farmers are key stakeholders for the Government in State, the Chief Minister said various measures, programmes and schemes are being implemented in State for various sections. He stressed on changing the lives of people positively. **(SB- CM)** Dy Chief Minister Mallu Bhatti Vikramarka also spoke. Earlier, the Bharat Summit has called for an urgent and equitable climate action on the second day of deliberations. MSL

**WEATHER**: Yesterday's North-South trough now runs from Telangana to Gulf of Mannar across Rayalaseema and Tamil Nadu due to this light to Moderate Rain or

Thunder showers Very likely to occur at ISOLATED places over Telangana in next 48 hours, according to IMD bulletin. Meanwhile five districts in Telangana had the mercury shooting up beyond 45 degree Celsius mark while the day temperatures in Hyderabad remained well above 41 degree Celsius. The highest day temperature of the State yesterday was recorded at Adilabad at 45.5 degree Celsius followed by Nirmal Jagtial, Nizamabad and Jogulamba Gadwal. PN



**NOTICE**: The Hyderabad police issued notices to four Pakistan nationals asking them to leave the country by tomorrow. The union Government had asked all Pakistan nationals staying in the country to leave India following the Pahalgam massacre incident. There are around 213 Pakistan nationals staying in the city and a majority of them are staying on long term visas granted by the government. The police identified four Pakistan nationals who were on a short term visa and handed over the notices to them.

**MANN KI BAAT:** Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani tomorrow at 11 AM. It will be the 121st episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast. A translated version of Mann Ki Baat in Telugu will be re-broadcast in all Hyderabad Kendras at 8 PM on the same day. NSD

**HEADLINES**

1. Prime Minister Narendra Modi as part of Rozgar Mela distributes over 51 thousand appointment letters to newly appointed youth in various government departments through video conferencing today. Union Ministers

Rajesh Bhushan Chowdhary and Bandi Sanjay participate in events held in Hyderabad.

2. The Information and Broadcasting Ministry issues an advisory to all media channels to refrain from showing live coverage of anti-terrorist operations and movement of security forces in interest of national security.

3. The Union Government directs airlines to implement passenger handling measures amid airspace restrictions.

4. Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani tomorrow at 11 AM

-

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 26th APRIL, 2025**
**SDP: MGL PAGE NO: 05**

**ORDER: ROZGAR MELA- BHARAT SUMMIT-ACB----BREAK---MEDIA ADVISORY-– GOVT. AIRLINES- NOTICE--MANN KI BAAT - WEATHER-NALSAR-**